Ugadi Special Song 2022 Mangli Folk Studio



Ugadi Special Song 2022 Mangli Lyrics అటు కోకిల కూత○ కొమ్మల్లో పాడే తొలి ఉగాది పాట ఇటు మామిడి కాత○ వగరుతో మోసుకువచ్చే ఉగాది నింటా చిరు వేప లేత పూత○ తనవెంట తీసుకువచ్చే ఉగాదినంతా వాసంత ఋతువుల వన్నె○ దోసిట్లో నింపుకు వచ్చే ఉగాది ఘనతా ఆరు రుచుల పచ్చడి అందించే○ ఈ ఉగాది నేడే అమృతాన్ని ఇలకే దించేసే చిరు వగరు చిరు కార○ తీపి లాగా చిరు చేదు చిరు ఉప్పు○ పులుపు కలెగలుపుగా మన బ్రతుకున ఆనందం దుఃఖం ఉంటాయిగా ఉగాది పచ్చడి తెలిపే నీతిదియేగా అటు కోకిల కూత○ కొమ్మల్లో పాడే తొలి ఉగాది పాట ఇటు మామిడి కాత○ వగరుతో మోసుకువచ్చే ఉగాది నింటా పంచాంగ శ్రవణాలు పద్య కవిత రాగాలు అష్టదిగ్గజాలకు ధీటుగా○ తెల్ల అంచు పంచెలు భుజం మీది కండువలు తెలుగు తేజస్సే వేరుగా తెలుగు జాతి సంవత్సర○ వందలేండ్ల మహోత్సవం సాంప్రదాయ వరోత్సవం○ సంస్కృతుల నవోత్సవం ఆదర్శం మనకట్టు○ అమ్మతనం మన బొట్టు మట్టి గుణమే మన గుట్టు○ ఊఉ ఊ ఊ చిరు వగరు చిరు కార○ తీపి లాగా చిరు చేదు చిరు ఉప్పు○ పులుపు కలెగలుపుగా మన బ్రతుకున ఆనందం దుఃఖం ఉంటాయిగా ఉగాది పచ్చడి తెలిపే నీతిదియేగా దుక్కి దున్నే నాగళ్ళు○ నవ్వే నల్ల రేగళ్ళు కొత్త సాలు నేడే మొదలుగా పలుగుపార పరవళ్ళు○ రైతు చెమట చిరుజల్లు అన్నానికి ప్రతిరూపాలుగా శ్రీవిళంబి నామ సంవత్సరం సిరులకిది శ్రీకారం పలుకుతోంది ఆహ్వానం పసిరికల మధుమాసం మట్టి పగిలి మొలకవును○ మొలక ఎదిగి మానవును మనిషికదే బ్రతుకవును చిరు వగరు చిరు కార○ తీపి లాగా చిరు చేదు చిరు ఉప్పు○ పులుపు కలెగలుపుగా మన బ్రతుకున ఆనందం దుఃఖం ఉంటాయిగా ఉగాది పచ్చడి తెలిపే నీతిదియేగా అటు కోకిల కూత○ కొమ్మల్లో పాడే తొలి ఉగాది పాట ఇటు మామిడి కాత○ వగరుతో మోసుకువచ్చే ఉగాది నింటా

Read the original article at:
https://www.lyricsofgana.com/ugadi-special-song-2022-mangli-folk-studio

SOCIAL MEDIA

Instagram | Facebook | YouTube